


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 30-03-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 161 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## తెలుగు జాతిని, తెదేపాను ఎవరూ విడదీయలేరు



హైదరాబాద్ (విజయభాను న్యూస్) : తెదేపా 40వ ఆవిర్భావ వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరగుతున్నాయి. 1982 మార్చి 29న హైదరాబాద్ ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించిన విషయం తెలిసిందే. ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన వేడుకలకు తెదేపా అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ సందర్భంగా చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు.

పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లా డుతూ... “40ఏళ్ల క్రితం చరిత్ర సృష్టించిన రోజు. తెలుగు జాతికి జరిగిన అవమానాలు చూసిన తర్వాత.. 40 సంవత్సరాలు తనను ఆదరించిన తెలుగుజాతికి ఏం చేయాలని ఎన్టీఆర్ ఆలోచించారు. పార్టీ పెట్టాలని కాకుండా.. ఒక ఆలోచనతో ముందుకొచ్చారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కొద్ది మందితో మీటింగ్ పెట్టారు. అది తెలిసి కొన్ని వేల మంది అప్పటికప్పుడు పోగయ్యారు. వాళ్ల ఆవేదన చూసిన తర్వాత అక్కడికక్కడే తెలుగు దేశం పార్టీ ఏర్పాటుకు నిర్ణయించి, పార్టీ పెడుతున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రయోజనాలు ఆకాంక్షించే ఆయన పార్టీ పెట్టారు. ధ్రువతార పెట్టిన పార్టీ ఒక చరిత్ర సృష్టించింది. ఎప్పటికైనా తెలుగు జాతి.. తెదేపా కంటే ముందు, తర్వాత అని లిఖించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఒక సంక్షేమం, అభివృద్ధి, తెలుగు వారి ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసాన్ని పెంచింది.. ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్టీఆర్. 40 ఏళ్లలో ఎన్నో చరిత్రలు సృష్టించాం... ఎన్నో రికార్డులు బ్రేక్ చేశాం. మరోసారి తెలుగు జాతికి పునరంకితం కావాల్సిన అవసరముంది. అందుకే పార్టీ స్థాపించిన ఈ

తరువాయి 2లో..

# ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై దృష్టిపెట్టాలి

## గడువులోగా పూర్తిచేయాలి

### జలవనరుల శాఖపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి (విజయభాను న్యూస్) : ఇరిగేషన్ ప్రాజెక్టులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. పోలవరం సహా ప్రాధాన్యతలుగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా ఇప్పటివరకూ జరిగిన పనులు, భవిష్యత్తులో పూర్తిచేయాల్సిన పనులపైనా అధికారులతో సీఎం విస్తృత సమీక్ష చేపట్టారు. ప్రాజెక్టుల వారీగా లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అనుకున్న గడువులోగా పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. పోలవరంలో దిగువ కాఫర్ డ్యాం, ఈసీఆర్ఎఫ్‌డ్యాంలకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చ డౌన్ స్ట్రీం కాఫర్ డ్యాంకు సంబంధించి అన్ని డిజైన్లూ వచ్చాయని, జులై 31 కల్లా పని పూర్తవుతుందని తెలిపిన అధికారులు, ఈసీఆర్ఎఫ్ డ్యాంకు సంబంధించి డిజైన్లు కూడా త్వరలో ఖరారవుతాయని తెలిపిన వీలైనంత త్వరగా డిజైన్లు తెప్పించుకోవాలన్న వెంటపడి మరీ పనులు చేయించుకోవాలన్న ఆర్ అండ్ ఆర్‌పైన ప్రత్యేక దృష్టిపెట్టామన్న అధికారులు ప్రాధాన్యతా క్రమంలో కుటుంబాలను తరలిస్తున్నామన్న అధికారులు, మొదటి ప్రాధాన్యత కింద తరలించాలనుకున్న వారిని ఆగస్టుకల్లా తరలించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు మొదటగా ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న 20946 కుటుంబాల్లో ఇప్పటికే 7962 మందిని తరలించామన్న అధికారులు. 3228 మంది ఓటీఎస్ కు దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన 9756 మందిని తరలించాలన్న అధికారులు. వీరిని త్వరగా పునరావాసం కల్పించాలన్న, డీబీటీ పద్ధతుల్లో ఆర్ అండ్ ఆర్ కింద ప్యాకేజీలు చెల్లించాలన్న సీఎం. నెల్లూరు బ్యారేజీ, సంగం బ్యారేజీ, అవుకు టన్నెల్ 2, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వర్క్స్, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ 1 నుంచి నీటి విడుదల, ఇదే ప్రాజెక్టులో టన్నెల్-2 పనులు, వంశధార నాగావళి అనుసంధానం, వంశధార స్టేజ్ 2లో ఫేజ్ 2 పనులపైనా సీఎం సమీక్ష నెల్లూరు బ్యారేజీ పనులు పూర్తిచేసి మే 15 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధంచేస్తున్నామన్న అధికారులు సంగం బ్యారేజీ పనులు కూడా దాదాపుగా పూర్తి కావొచ్చాయన్న అధికారులు. మే 15 నాటికి పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేస్తామన్న అధికారులు సంగం బ్యారేజికి మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజిగా నోటిఫై చేయాలని ఆదేశించిన అవుకు టన్నెల్-2లో మిగిలిపోయిన పనులు కేవలం 77.5 మీటర్లు, ఈసీజన్‌లో పనులు పూర్తిచేస్తామన్న అధికారులు 120 రోజుల్లో పనులు పూర్తిచేసేలా ప్రణాళిక వేశామన్న అధికారులు. లైనింగ్ సహా ఆగస్టుకల్లా పనులు పూర్తయ్యేలా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశాలు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్ - 2 పనులపై సీఎం సమీక్ష నెలకు 400 మీటర్ల మేర పనులు చేస్తున్నామన్న అధికారులు ఇది మరింతగా పెంచి 500 మీటర్ల వరకూ టన్నెల్ తవ్వకం పనులు చేస్తామన్న అధికారులు. టన్నెల్ 1 ద్వారా సెప్టెంబర్

తరువాయి 2లో..

# ఎరువులపై సబ్సిడీని పెంచి రైతును ఆదుకోండి

### కేంద్ర ప్రభుత్వానికి వి.విజయసాయి రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ : నానాటికీ పెరుగుతున్న ఎరువుల ధరలతో రైతాంగం అతలాకుతల మవుతున్నందున కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీని పెంచి రైతాంగాన్ని ఆదుకోవాలని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో మంగళవారం జీరో అవర్‌లో ఆయన ఈ అంశంపై మాట్లాడుతూ గత ఏడాదిగా ఎరువుల ధరలు గణనీయంగా పెరగడంతో రైతాంగం తీవ్ర ఇక్కట్ల పాలవుతోందని అన్నారు. ఏడాది కాలంలో వివిధ ఎరువుల ధరలు సగటున 45 నుంచి 60 శాతం పెరిగాయి. దీని వలన సాగు పెట్టుబడి వ్యయం పెరిగి రైతుల కష్టార్జితానికి గండి పడుతోంది. ఇప టికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రైతాంగానికి పెరిగిన ఎరువుల ధరలు శరాఘాతంగా పరిణమించాయని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రష్యా-ఉక్రెయిన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా దేశంలో ఎరువులకు మరింత కొరత ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. భారత్ ఏటా దిగుమతి చేసుకునే ఎరువులలో 10 శాతం ఈ రెండు దేశాల నుంచే వస్తోందని అన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు మాదిరిగానే ఎరువుల ధరలు కూడా మరింతగా పెరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

అదే జరిగితే రైతాంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోతుందని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీని లక్షా 40 వేల కోట్ల రూపాయల నుంచి లక్షా 5 వేల కోట్ల రూపాయలకు అంటే 30 శాతం తగ్గించింది. ఏడాదిగా ఎరువుల ధరలు క్రమేపీ పెరుగుతుంటే ప్రభుత్వం బడ్జెట్‌లో ఎరువులపై సబ్సిడీని గణనీయంగా తగ్గించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి రైతు వ్యతిరేక చర్యకు పాల్పడటం దురదృష్ట కరమని అన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రైతాంగాన్నిఆదుకోవలసిన తక్షణ కర్తవ్యం ప్రభుత్వంపై ఉన్నందున వెంటనే ఎరువులపై సబ్సిడీని పెంచాలని విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో12 సాగరమాల ప్రాజెక్ట్‌లు

### : కేంద్రమంత్రి శర్బానంద్ సోనోవాల్



న్యూఢిల్లీ : సాగరమాల పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశాఖపట్నం పోర్టు ట్రస్టు చేసిన 12 ప్రాజెక్ట్ ప్రతిపాదనలను చేపట్టినట్లు కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్ తెలిపారు. రాజ్యసభలో మంగళవారం ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా ఆయన ఈ విషయం వెల్లడించారు. సాగరమాల పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.412 కోట్లు

తరువాయి 2లో..




## మన్యం అభివృద్ధికి అభ్యంతరాలు పెట్టకండి

### జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



పాడేరు (విజయభాను) : మన్యం అభివృద్ధికి అభ్యంతాలు పెట్టవద్దని ఐటిడి ఏ చైర్మన్ , జిల్లా కలెక్టర్ డా . ఎ . మల్లికార్జున స్పష్టం చేసారు . ఐటిడి ఏ డా . బి ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన 72 వ ఐటిడి ఏ పాలక వర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలను అతిక్రమించ కుండా గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి

తరువాయి 2లో..

## అంగన్వాడీ కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- విశాఖపట్నం సిటీ లో రెండవ రోజు సమ్మె విజయవంతం
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.శ్యామల దేవి




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ విశాఖ జిల్లా కార్యదర్శి. పి శ్యామలా దేవి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఎంవిపి కాలనీ లో ఐ సి డి ఎస్ ప్రధాన కార్యాలయం వద్ద రెండు రోజుల సమ్మెలో భాగంగా

తరువాయి 2లో..

# మాడుగుల లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విమాడుగుల : (విజయభాను న్యూస్): ప్రజలకు కనీస అవసరాలైన కూడు గూడు అందించాలన్న లక్ష్యంతో ఏర్పడినదే తెలుగుదేశం పార్టీ అని మాడుగుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి వి జి కుమార్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు టిడిపి పార్టీని ప్రారంభించి 40 సంవత్సరాలు పూర్తి అయింది అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీరామారావు ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ కేంద్రమైన మాడుగుల తో పాటు అన్ని గ్రామాల్లోనూ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ప్రధమ స్థానమే లక్ష్యంగా

# ప్రజాభిప్రాయ సేకరణ

– అదనపు కమిషనర్ ఎ.వి.రమణి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ విశాఖ అభివృద్దే ధ్యేయంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రామలను చేపడుతుందని, నగర ప్రజలందరూ ప్రజాభిప్రాయ సేకరణలో తమ అభిప్రాయాలను తెలిపి స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో విశాఖ నగరం అగ్రస్థానం సాధన దిశగా సహకరించాలని జివిఎంసి అదనపు కమిషనర్ ఎ.వి. రమణి అన్నారు. ఈ విషయమై మంగళవారం ఆమె జివిఎంసి ఉద్యోగులతో, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జివిఎంసి పాత సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు కావలిసిన మౌళిక సదుపాయాలను, సంక్షేమ కార్యక్రమాలను కల్పిస్తూ నగర అభివృద్ధికి జివిఎంసి కృషి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న పరిశుభ్ర నగరాల పోటీలలో విశాఖ నగరం అంచలంచెలుగా మెరుగైన స్థానం సంపాదిస్తూనే ఉందన్నారు. ఇప్పుడు జుగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో కూడా జివిఎంసి విశాఖ నగరానికి అగ్రస్థాన సాధన దిశగా కృషి చేస్తుందన్నారు. ఈ సర్వేక్షణ్ లో ప్రజల అవగాహన దిశగా ప్రజాభిప్రాయ సేకరణకు ఉద్యోగులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం ప్రాజాభిప్రాయ సేకరణలో విశాఖ నగరం ప్రధమ స్థానం పొందడం సంతోషదాయకమన్నారు. ఈ సంవత్సరం విశాఖ నగరంతో ఇతర నగరాలు కూడా గట్టి పోటీను కనబరుస్తున్నాయన్నారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి మాట్లాడుతూ గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ లో 9వ ర్యాంకు వచ్చిందని, ఈ సంవత్సరంలో మొదటి ర్యాంకు సాధించేందుకు అందరి కృషి అవసరమని, ప్రస్తుతం సిటిజన్ ఫీడ్ బ్యాకులో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ మనతోపాటూ ప్రధాన నగరాలు పోటీ పడుతున్నయన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో ప్రజలకు అవగాహన కల్పించి వారి నుండి ప్రజాభిప్రాయలను సేకరించి విశాఖ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో ముందుంచాలని, పోటీతత్వం తీవ్రంగా ఉన్నందున, అవసరమైన అవగాహన పరమైన కార్యక్రమాలు ప్రజలతో చేపట్టాలన్నారు.

ఈ విషయమై స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో విశాఖ నగరానికి ప్రధమ స్థానమే లక్ష్యంగా జివిఎంసి కమిషనర్ ఎంతో కృషి చేస్తున్నారంటూ, జివిఎంసి ఉద్యోగులందరూ ప్రజాభిప్రాయ సేకరణలో చిత్త శుద్దితో విధులు నిర్వహించాలని అదనపు కమిషనర్ సూచించారు.

# నగర సుందరీకరణే ముఖ్యం

– జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నగర సుందరీకరణకి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జోన్-3, 24వ వార్డు పరిధిలోని రేసపువానిపాలెం, క్రాంతినగర్, సత్యం జంక్షన్, నక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ సాడి పద్మావతితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వార్డులోని పలు సమస్యలను తెలుసుకుంటూ స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మెరుగైన ర్యాంకు సాధనకు అందరి సహకారం అవసరమని తెలిపారు. ప్లాస్టిక్ సంచులు బదులు గుడ్డ సంచులు వాడాలని, ప్రతి దుకాణం ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు పెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. బహిరంగంగా చెత్త పడే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి, అందమైన రంగులతో తీర్చిదిద్దాలని తెలిపారు. యూజర్ చార్జీలుపైప్రజలకు అవగాహన కల్పించి వసూలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో ఆక్రమణలు అధికంగా ఉన్నాయని, సీఎంఆర్ సెంట్రల్ ప్రాంతంలో దీర్ఘకాలంపాటు వాహనాలు పార్కింగ్ చేసి ఉంటున్నాయని వాటిని వెంటనే తొలగించాలని సీఎంఆర్ సెంట్రల్ హైవే గ్రీన్ బెల్ట్ ఏరియాలో అస్తవ్యస్తంగా ఫార్కింగ్ చేసి రహదారికి ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వార్డులోని ఇంటింటికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచి అనుసంధానం చేయాలని ఎన్.హెచ్.-5 సర్వీస్ రోడ్డులోని గెడ్డలను శుభ్రపరచాలని, రేసపువానిపాలెం నుండి నక్కవానిపాలెం మధ్య హైవే ఉన్నందున ప్రజలు హైవే దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయాలని కార్పొరేటర్ తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోన్-3 జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, ఎసిపి వెంకటేశ్వర రావు, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస రావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, సహాయక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులు, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలు అభివృద్ధికి సోపానాలు

– డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



పోలాకి : ముఖ్యమంత్రిగా జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమం గతంలో ఎప్పుడూ జరగలేదని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలంలోని గొల్లల వలసలో సచివాలయం, డోల గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. విభజన గాయాలు, గతంలో ప్రణాళికాబ్ధంగా లేని ప్రభుత్వ వ్యయాలు కొంత ఇబ్బందులు పెడుతున్నా మహా సంకల్ప పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. సచివాలయాల సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులను గౌరవించుకుంటూ ప్రతి పనిలోనూ మంచి ఫలితాలు సాధించేందుకు పనిచేయాలన్నారు. సచివాలయాలు అభివృద్ధికి పట్టుగొమ్మలు అని కృష్ణ దాస్ వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

మధురవాడ (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మధురవాడలో వాడవాడలా తమ్ముళ్లు సంబరాలు నిర్వహించారు, మహా విశాఖ జోన్ 2 పరిధి 6వ వార్డు లో స్టేడియం వద్దనున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ళతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగోడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశమని అభివర్ణించారు. నాలుగు దశాబ్దాలుగా పసుపు జెండా రెపరెపలాడుతోందని అన్నారు. పార్టీ ఈ స్థాయిలో ఉండటానికి లక్షలాది మంది కార్యకర్తలు, కోట్లాది మంది ప్రజల ఆశీస్సులే కారణమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొల్లంగి ఆనందబాబు, కే వి ఆర్ క్యాటరింగ్ అధినేత గురునాథ, పోతిన రఘు, నాగేశ్వరరావు, లోలగడ జానకిరామ్, కొరగంజి సూరిబాబు, సర్వదేవుళ్లు, బాబ్జి, బలరాం తదితరులు పాల్గొన్నారు అనంతరం గాయత్రీ నగర్లో టీడీపీ కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా దాసరి శ్రీను అద్వర్యం పలువురు టీడీపీ లో చేరారు అనంతరం కె వి ఆర్ కేటరింగ్ అధినేత గురునాథ్ ఆధ్వర్యంలో యువతకు వాలీ బాల్ కిట్, ఫ్లడ్ లైట్స్ మరియు క్రికెట్ కిట్లు అందేజేశారు. అలాగే 5వ వార్డు పరదేసిపాలెం లో కార్పొరేటర్ మొల్లీ హేమలత అధ్యక్షతన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మొల్లీ హేమలత మాట్లాడుతూ 40 వసంతాల పసుపు పండుగ జరుపుకోవడం ఎంతో



ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజలకు రొండు రూపాయలకే బియ్యం అందించిన ఘనత ఎన్టీఆర్ కె సాధ్యమని అన్నారు. అధికారం వి ఉన్నా లేకపోయినా ప్రతి క్షణం ప్రజల గురించి ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణ రావు, వార్డు అధ్యక్షుడు నాగోతి వెంకట సత్యన్నారాయణ, భీమిలి నియోజికవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, నమ్మి రమణ, కొండపు రాజు, సూరిబాబు రెడ్డి, భాస్కర్, కంచర దాలిందొర, నమ్మి శ్రీను, పాత్రో, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఉత్తరాంధ్ర సుజల ప్రవంతిపై దృష్టిపెట్టాలి

నెలలో నీటి సరఫరా ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన 2023 నాటికి టన్నెల్ -2 సహా అన్నిరకాల పనులు పూర్తిచేసి.. రెండు టన్నెళ్ల ద్వారా నీళ్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు వంశధార నాగావళి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్న అధికారులు అక్టోబరు నాటికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం వెలగొండ ప్రాజెక్టు కింద ఉదయగిరి, బద్వేలు ప్రాంతాలకు నీటిని అందించడానికి టెండర్లు పిలవాలని సీఎం ఆదేశం వంశధార నదిపై గొట్టా బ్యారేజి వద్ద నీటిని లిఫ్ట్ చేసి హిరమండలం రిజర్వాయర్లోకి పంపింగ్కు సంబంధించిన ప్రణాళికలు రూపొందిచాలని ఆదేశం వంశధారపై నేరడి వద్ద బ్యారేజీకి సన్నాహాలపైనా సీఎం సమీక్ష. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం దాదాపుగా ఏపీనే భరిస్తోందని, బ్యారేజీ నిర్మాణం చేస్తే ఒడిశాకూడా సగం నీటిని వాడుకునే అవకాశం ఉందన్న. ఇరు రాష్ట్రాలకూ ఇది ప్రయోజనకరమన్న సీఎం. వీలైనంత త్వరగా నేరడి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. ఉత్తరాంధ్రలోని నాలుగు ప్రాజెక్టు పనులపైనా ౕతోటపల్లి బ్యారేజీ, గజపతినగరం బ్రాంచి కెనాల్, తారరామ తీర్థసాగర్, మహేంద్ర తనయ ఆఫ్షోర్ ప్రాజెక్టుపైనా తోటపల్లి ప్రాజెక్టు కింద అన్ని పనులనూ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ కింద పనులనూ వేగవంతం చేయాలన్న సీఎం. ఆర్థిక శాఖ అనుమతులు తీసుకుని టెండర్లు పిలవాలని ఆదేశం తారకరామ తీర్థసాగర్లో రిజర్వాయర్ పనులు పూర్తికావొచ్చాయన్న అధికారులు. మిగిలిన పనులు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశాలు సారిపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని ఆదేశాలు టన్నెల్ సహా ఇతర పనులూ కొనసాగుతున్నాయన్న అధికారులు మహేంద్ర తనయ ప్రాజెక్టు పనులపైనా సీఎం సమీక్ష ప్రాజెక్టును పూర్తిచేయడానికి తదేక దృష్టిపెట్టాలన్న సీఎం ఆర్థిక శాఖ అనుమతులు తీసుకుని టెండర్లు పిలవాలని ఆదేశం ఉత్తరాంధ్ర సుజల ప్రవంతిపైనా దృష్టిపెట్టాలన్న సీఎం మెయిన్ కెనాల్ను శ్రీకాకుళం వరకూ తీసుకెళ్లాలన్న సీఎం దీనికి సంబంధించిన భూ సేకరణ తదితర అంశాలపై దృష్టిపెట్టాలన్న సీఎం సమీక్షా సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి అనిల్కుమార్ యాదవ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్ శర్మ, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణ రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### అంగన్వాడి కనీస వేతనం 26,000 ఇవ్వాలి

ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని రక్షించండి, ప్రజలను కాపాడండి అనే నినాదంతో అన్ని రంగాల కార్మికులు ఏకమై సమ్మెను జయప్రదం చేశారన్నారు.

ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసి ప్రైవేటు ఏజెన్సీసంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలు మానుకోవాలని . ఐసిడిఎస్ను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సామాన్య మధ్యతరగతి ప్రజలకు అనేక సేవలందిస్తున్న అంగన్వాడీ కేంద్రాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం కుట్రపూరితంగా నిధులలో కోతలు విధిస్తోంది అని అన్నారు.

## మన్యం అభివృధికి అభ్యంతరాలు పెట్టకండి

చేయాలని సూచించారు . డిఎల్సిలో మంజూరు చేసిన రోడ్డు నిర్మాణాలకు అటవీ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని చింతపల్లి ఎంపిపి కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడంతో ఆయన వెంటనే స్పందించారు . ప్రతీ గిరిజన గ్రామానికి కనీస రహదారి నిర్మాణానికి డి ఎల్ సిలలో ఆమోదించడం జరిగిందని ఆమేరకు పనులు జరుగుతున్నాయన్నారు . రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వవద్దని అవసరమైతే తనకు నోటీసులు ఇవ్వాలని అటవీ శాఖ అధికారుల నుద్దేశించి అన్నారు . గిరిజనులంతా మన బిడ్డల్లా ఆలోచన చేయాలన్నారు . 2024 నాటికి మన్యంలో రోడ్లు లేకపోవడమనేది బాధాకరమన్నారు . కనీసం ఆసుపత్రికి పోవాలన్నా రోడ్డు ఉండాలని అన్నారు . వైద్య ఆరోగ్య శాఖ , విద్యా శాఖపై ముఖ్యంగా చర్చించారు . గత పాలక వర్గం సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న కమిటీని పర్యవేక్షణ చర్యలను సభ్యులకు పునరుద్ధరిస్తామన్నారు . వివరించారు . పాఠశాల సేవల వైద్య ఆరోగ్య పర్యవేక్షణకు కమిటీని నియమిస్తామన్నారు . ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఏజెన్సీలో 60 వేల పరీక్షల మంది చిన్నారులున్నారని సికిల్ వారందరికి సెల్ ఎనిమియా నిర్వహించడానికి అవసరమైన ప్రక్రియ జరుగుతోందన్నారు . కెజిహెచ్ ఉన్న ట్రైబల్ సెల్ను పటిష్ట పరిచామని చాలా కాలంగా అక్కడే పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి కొత్తవారిని నియమించడం జరిగిందన్నారు. కెజిహెచ్ చేసి వైద్యపొందిన గిరిజనులకు అంబులెన్సు సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు . వంజంగి పర్యాటక ప్రాంతాన్ని రూ .50 లక్షలతో అభివృద్ధి చేయడానికి అంచనాలు రూపొందించామని అన్నారు . సుజనకోటలో రూ .3 కోట్లతో పర్యాటకపరంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామన్నారు . ఏజెన్సలో వివిద విభాగాల్లో , విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న 110 నాల్గవ తరగతి ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు . జి.మాడుగుల , జి . కె . వీధి మండలాల్లో రూ .4 కోట్ల వ్యయంతో ఇకో కాఫీ పల్పింగ్ యూనిట్లు నెలకొల్పుతున్నామని , భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసామన్నారు . మండల పరిషత్ స ర్వ సభ్య సమావేశాలకు అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు . అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ కెజిహెచ్ ఎన్ని అంబులెన్సులు ఉన్నాయి , ఏజెన్సీలో ఎన్ని అంబులెన్సులు ఉన్నాయో తెలియ జేయాలని , అవసరమై ఎంపి నిధుల నుండి అంబులెన్సులు మంజూరు చేస్తానని చెప్పారు . 2019-20 నుండి నేటి వరకు పాఠశాలల అభివృద్ధికి మంజూరు చేసిన నిధుల వివరాలపై ఆరాతీసారు . పాఠశాలలకు కల్పిస్తున్న తాగునీటి వసతులపై ప్రశ్నించారు . ఎం ఎల్సి మాధవ్ మాట్లాడుతూ తీసారు . 3,4,5 తరగతుల విద్యార్థుల చర్యలను ప్రశ్నించారు . ఏజెన్సీలో ఎన్ ఇ పి ప్రాగ్రాం అమలుపై ఆరా ఉన్నత పాఠశాలలకు చేర్పించడానికి చేపట్టిన 1700 మంది అవుట్ సోర్సింగ్ టీచర్లు ఉన్నారని వారందరిని కాంట్రాక్టు టీచర్లుగా మార్చడానికి తీర్మానం చేయాలన్నారు . జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ కె.జి.హెచ్ వైద్యం పొందిన అనంతరం ఇళ్లకు తరలించడానికి అంబులెన్సులను వెంటనే సమకూర్చాలన్నారు . పాడేరు ఎం ఎల్ ఎ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఐటిడిఏ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గిరిజన యువతకు అందిస్తున్న సివిల్ ఉచిత శిక్షణకు చర్యలు చేపట్టిన ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణను అభినందించారు .50 మంది అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ అందిస్తున్నారని , మరో 20 మందికి పెంచాలని సూచించారు . ప్రతీ సచివాలయంలో ట్రైబల్ సెల్ సేవలపై బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు . అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ నాన్ షెడ్యూల్డు గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతంలో విలీనం చేయాలన్నారు . ఏజెన్సీలో కాఫీ , సిల్వర్ ఓక్ నర్సరీలు పెంచాలని సూచించారు . అంతకు మందు విడివికె ఉత్పత్తుల స్టాల్ను అతిథులు సందర్శించారు . విడివి ఉత్పత్తుల క్యాలెండరును అతిథులు ఆవిష్కరించారు . ఈ సమావేశంలో సబ్ కలక్టర్ అభిష్,ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు , ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి ఎస్ ప్రభాకర్ , ఎం . వేంకటేశ్వరరావు , 11 మండలాల జెడ్పిటిసిలు , ఎంపిటిసిలు , జిల్లా అధికారులు , 11 మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు జాతిని, తెదేపాను ఎవరూ విడదీయలేరు

ప్రదేశానికి వచ్చాం. తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్. తెలుగు వారు ఉన్నంతకాలం తెదేపా ఉంటుంది. తెలుగు జాతిని, తెలుగుదేశం పార్టీని ఎవరూ విడదీయలేరు" అని చంద్రబాబు స్పష్టం చేశారు. తెదేపా నేతలు నందమూరి బాలకృష్ణ, అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు, పార్టీ నేతలు.. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళులర్పించారు.

## ఏపీలో12 సాగరమాల ప్రాజెక్ట్లు

కేటాయించినట్లు మంత్రి చెప్పారు. ఈ నిధులను సాగరమాల ప్రాజెక్ట్లు చేపట్టే మేజర్ పోర్టులు, నాన్-మేజర్ పోర్టులు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర మారిటైమ్ బోర్డులు ఇతర ప్రభుత్వ సంస్థలకు ఆర్థిక సాయం కింద కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ప్రాజెక్ట్ పురోగతిని బట్టి మూడు విడతలుగా నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో సాగరమాల పథకం కింద చేపట్టిన ప్రాజెక్ట్లలో ఇప్పటి వరకు అయిదు ప్రాజెక్ట్లు పూర్తయినట్లు మంత్రి వెల్లడించారు. విజయవాడ భవానీ ద్వీపంలో పాసింజర్ జెట్టీ నిర్మాణ పనులు, నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు, కోస్తా జిల్లాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ రెండో దశ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్ట్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కాకినాడలో ప్రస్తుతం ఉన్న జెట్టీని మెరుగుపరచి సీ ప్లేన్ జెట్టీ అభివృద్ధి చేయడం, భీమునిపట్నంలో పాసింజర్ జెట్టీ నిర్మాణం, కళింగపట్నంలో పాసింజర్ జెట్టీ నిర్మాణం పనులను ఆయా నిర్మాణ సంస్థలకు అప్పగించామని రెండేళ్లలోగా పూర్తవుతాయని మంత్రి చెప్పారు.

# పూడిమడకలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు ఆద్వర్యంలో పూడిమడకలో మంగళవారం టిడిపి 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన టిడిపి జెండాను ఎగురవేసి వందలాది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. మేరుగు బాపు నాయుడు మాట్లాడుతూ బడుగు , బలహీన వర్గాల సంక్షేమం కోసం అనాడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు టిడిపిని స్థాపించారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం , టిడిపి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును 2024 లో ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం అనకాపల్లి పార్లమెంటరీ టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో టిడిపి గెలుపే ద్యేయంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయా లన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేరుగు వెంకటరావు , ఉమ్మిడి కొండయ్య , మేరుగు మహేష్, కాసారపు పోలరాజు , చోడిపల్లి యర్రయ్యతాత , మైలపల్లి మసేను , ఎరిపల్లి కోదండరావు , సమ్మంగి లక్ష్మణ , ఎరిపల్లి ముత్యాలు (యన్ టి ఆర్ ) , కొవిరి బంగారయ్య , సూరాడ నూకరాజు అధిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐహెచ్అర్ఎ రాష్ట్ర కార్యదర్శిగా అశాజ్యోతి

## మేయర్ చేతులు మీదుగా నియామక పత్రం అందజేత





పరవాడ (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యాలయాన్ని విశాఖపట్నంలో మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హజరై అమె చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అద్యక్షులు పి.రామ్మోహన్ అద్యక్షత వహించారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా చిట్టిమోజు అశాజ్యోతి నియమితులైన్నారు. ఈమేరకు మంగళవారం విశాఖపట్నంలో గల మానవహక్కుల సంఘం కార్యలయంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ అద్యక్షులు వారు అదేశాలు మేరకు రాష్ట్ర అద్యక్షులు పి.రామ్మోహన్ అద్యక్షతన రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చిట్టిమోజు అశాజ్యోతి నియామిక పత్రాన్ని విశాఖ మేయిర్ గొలగాని హరి వెంకట కుమారి అందజేసారు. ఈ సందర్భంగా అమె మాట్లడుతూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా చిట్టిమోజు అశాజ్యోతిని నియ మించడం ఎంతో అభినంద నీయమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకురాలు పేడాడ రమాకుమారి, అదికారులు, నాయకులు తథితర్లు పాల్గోన్నారు.

## విశాఖ ఉక్కులో హెూరెత్తిన ఉద్యమం



గాజువాక : (విజయభాను న్యూస్ ): విశాఖ ఉక్కు పై కేంద్రం అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ విశాఖ ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో సమ్మె ని నిర్వహించారు. అ ఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు గేట్లు బయట రోడ్లపై కూర్చుని తమ నిరసనను తెలియజేశారు. నాయకులు కార్మికులు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత విద్యకు ప్రాధాన్యత

## - ఏ. కొత్తపల్లి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఒక్క ప్రభుత్వ పాఠశాల విద్య అనే సాధ్యమని అన్ని వసతులతో కూడిన విద్య ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు అభ్యసించగలరు అని ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. స్వర్ణలత అన్నారు. మండలంలోని ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష లకు హాజరవుతున్న విద్యార్థులందరినీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు వై. స్వర్ణలత అభినందిస్తూ విద్యార్థులందరూ పట్టుదలతో కృషి చేసి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థి దశ నుండి లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సాధ్యమని ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకొని విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె సూచించారు. పాఠశాలలో మంచి క్రమశిక్షణ కలిగి అన్ని విషయాలలో ప్రతిభ కనపరిచిన ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఏడుగురు విద్యార్థులను ఎంపిక చేసి స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2021-22 సంవత్సరానికి ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్, మెడల్సు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, హాజరై పదవ తరగతి విద్యార్థులు అందరూ టెన్ బై టెన్ మార్కులు ఐఐఐటి సీట్లు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులందరూ పదోతరగతిలో మంచి మార్కులు సాధించడానికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత కూడా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అన్నారు.

## జివియంసి 32వ వార్డులో

# మహిళా నాయకురాలు పంపాన రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : జీవీఎంసీ 32 వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వార్డు మహిళా నాయకురాలు పంపాన రాజ్యలక్ష్మి ఆధ్వ ర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ నాయకులతో కలిసి రాజ్యలక్ష్మి పార్టీ జెండా ఆవిష్కరించారు.అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా నాయకులు, కార్యకర్తల ఆనందోత్సహాల మధ్య కేక్ కట్ చేసి పార్టీ అభిమానులకు పంపిణీ చేసారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఎస్.వీ. ప్రసాద్, ఈ.అప్పారావు, డీ.శంకర్ రావు, డీ.ధర్మేశ్,ఎన్.ఝాన్సీ రాణి,సిహెచ్ కృష్ణవేణి, వై.మోహన,సిహెచ్ అరుణ తదితరులకు ఘనంగా సన్మానం చేసారు.ఈ సందర్భంగా పంపాన రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 40 సంవత్సరాల మహాప్రస్థానంలో కార్యకర్తలు, నాయకుల త్యాగాలు మరువలేనివన్నారు. పేదలకు కూడు,గూడు, గుడ్డ అనే నినాదంతో పార్టీ పెట్టి ఎందరో అభాగ్యుల కన్నీళ్లు తుడిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన మొట్ట మొదటి వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. వృద్ధులకు పింఛన్, మహిళలకు ఆస్తిలో వాటా హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు.ఆ మహనీయుని స్ఫూర్తితో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా టీడీపీ జెండాను నిలిపారన్నారు. తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, తెలుగు రాష్ట్రాలను ప్రపంచ పటంలో నిలబెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నాయకులు అల్లిపిల్లి జగ్గా, రవి వర్మ, యువనేత పంపాన దుర్గా ప్రసాద్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ అమర్ రహే, తెలుగుదేశం జిందాబాద్, చంద్రబాబు జిందాబాద్ నినాదాలతో హెూరెత్తించారు.

# నూకాలమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ ఉత్సవాలకు ఉత్సవ కమిటీ మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు , ఎండో మెంట్ అధికారులు కలసి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయంలోకి క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు మంచి నీటి వసతి కూడా కల్పిస్తున్నామని ఆలయ ఈవో కీర్తి శ్రీనివాస్ అన్నారు. ఆలయంలోనికి ప్రవేశించే భక్తులు మాస్క్ లు తపన్నిసరిగా ధరించాలని కోరారు. అలాగే కార్లకు మరియు ద్వి చక్ర వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాట్లు చేశామని భీమిలి ట్రాఫిక్ ఎస్సై సి.హెచ్ చిరంజీవిరావు తెలిపారు. దొరతోట రోడ్డు వైపు వచ్చే వాహనాలకు యోగా సెంటర్ దగ్గర అలాగే తగరపువలస రోడ్డు నుండి వచ్చే వాహనాలకు భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ దగ్గరఅలాగే బీచ్ రోడ్డులో వచ్చే వాహనాలకు రెసిడెన్షియల్ స్కూల్ సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేశామని, పార్కింగ్ వద్ద లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఉదయం పూట ట్రాఫిక్ ని బట్టి వాహనాలను సెయింట్ ఆన్స్ పాఠశాల వరకు కూడా వాహనాలను అనుమతిస్తామని అక్కడ కూడా పార్కింగ్ వసతి కల్పిస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలు కోవిడ్ నిబంధనలు వల్ల అధిక సంఖ్యలో భక్తులు రాలేదని ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు వస్తారని గ్రామస్తులు భావిస్తున్నారు. అలాగే సోమవారం అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆలయ ట్రస్ట్ బోర్డు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, ఉత్సవ కమీటీ అధ్యక్షుడు మైలపల్లి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమలో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే : ఎమ్మెల్యే గణబబు



ములగాడ : (విజయభాను న్యూస్ ): పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61 వ వార్డ్ మల్కాపురం ప్రధాన కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో అదేవిధంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ రామకృష్ణాపురం ప్రధాన కూడలి వద్ద టిఎన్టియుసి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ నాయకులు చింతలపూడి సత్యనారాయణను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలతోనే ఉంటుందని. గెలిచిన ఓడిన ప్రజల పక్షాన ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రములో రాక్షస పాలన తో ప్రజలు విసిగిపోయారని రానున్న ఎన్నికల్లో తెదేపాకు పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం తెదేపా నాయకులు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 61 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి సోమేశ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి మాలి నాయుడు,జిల్లా ట్రేడ్ యూనియన్ పశ్చిమ నియోజక మహిళా అధ్యక్షురాలు లాలం లావణ్య ,తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క లక్ష్మణరావు జోగి బాబు. సర్వసిద్ధి శ్రీలక్ష్మి, కాకి పోలిరెడ్డి, కోరుబిల్లి రాము, జయశంకర్,డేవిడ్ ఆర్మీ శ్రీను, పైడిరాజు, తెలుగుదేశం పార్ట్ పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి దేవర అప్పలరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపు ఎం. అలమండలో నూకాంభిక అమ్మవారి పండుగ మహెూత్సవాలు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని ఎం. అలమండ గ్రామంలో కొత్త అమావాస్య పర్వదినం పురస్కరించుకొని నూకాంబిక అమ్మవారి పండగ మహెూత్సవాలు బుధ, గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ దాడి జగన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల పాటు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు తో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. గురువారం గ్రామంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందన్నారు. అదేరోజు గ్రామస్తులు సహాయ, సహకారాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పిటిసి కర్రీ సత్యం, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి శంకర్ తదితరులు హాజరవుతారన్నారు. అనంతరం ఎడ్ల పరుగు ప్రదర్శన లో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యామైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యామైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.

# సమయాన్ని జ్ఞాన సముపార్జనకు వెచ్చించండి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథ శర్మ**




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని జ్ఞాన సముపార్జనకు వెచ్చించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.హరిహర నాథ శర్మ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ న్యాయ కళాశాల ప్లేస్‌మెంట్ కన్సల్టెన్సీ సెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'న్యాయ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు' ఒక రోజు వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. వృత్తిని అనుసరించడం చేర్చుకోవాలన్నారు. సమాజానికి సేవ చేసే అవకాశం న్యాయవాదులకు ఉంటుందని, సామాజిక ఇంజనీర్లుగా న్యాయ వాదులు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల స్థాయిలో అపరిమిత జ్ఞానాన్ని పొందడానికి కృషిచేయాలని సూచించారు. న్యాయనిపుణులకు భారీ వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు నేడు పుష్కలంగా లభిస్తున్నాయన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఉన్నతికి అంతర్గత ప్రేరణ ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకుని స్వీయ ప్రేరణతో ముందుకు సాగాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ న్యాయవాదులుగా, కార్పొరేట్ రంగాలలో సైతం వీరికి డిమాండ్ పెరిగిందన్నారు. అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన సామర్థ్యాలను విద్యార్థులు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఉపాధి అవకాశాలపై ఏయూ న్యాయ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య వై.సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ అధికారిణి ఆచార్య కె.సీతామాణిక్యం, ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య డి.సూర్య ప్రకాష రావు, డాక్టర్ ఎల్.వి.కె ప్రసాద్, డాక్టర్ కె.పల్లవి, రెహమూన్నీసా బేగం, ప్రీతి మోక్షగుండం, న్యాయవాది వై.ఎస్ లక్ష్మిలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# పాఠశాల విద్యార్థులకు గీతం వైద్య పరీక్షలు



రుషికొండ (విజయభాను న్యూస్) : స్థానిక రుషికొండ పరిధిలోని వాడపాలెం మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గీతం ఆసుపత్రి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిభిరంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్యరక్షణ-పోషకాహారం పై అవగాహన కల్పించారు. గీతం ఆసుపత్రి వైద్యులు గొంతు, ముక్కు, చెవి విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.వి.సరస్వతి, ఛర్మ వ్యాధుల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫర్జానా మహ్మద్, చిన్న పిల్లల విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ త్రినాధ్ నాయుడు విద్యార్థులకు, ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 52 మంది విద్యార్థులను పరీక్షించినట్లు గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.గోపీనాధ్ తెలిపారు. ఎన్ఎస్ ఎస్ వలంటీర్లు పాఠశాల విద్యార్థులకు పోషకాహారం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఖాశింబీ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## "శివ శ్రీ" ని సత్కరించిన శ్రీ శారదా స్కూల్ యాజమాన్యం.

అన్నవరం : ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్ ఢిల్లీ లో నిర్వహించిన చెస్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన "శివ శ్రీ" ని అన్నవరం స్థానిక శ్రీ శారదా ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ కె.కృష్ణవర్మ మరియు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శివ శ్రీ మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని , ఎన్నెన్నో విజయాలు అందుకోవాలని అన్నారు.ఇంత ప్రతిభ ను కనబరచిన శివశ్రీ కి చిన్న చిరు సత్కారం గా శాలువా కప్పి, షీల్డు తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కవి సమయం

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం


మాసం : ఫాల్గుణ; తిథి : త్రయోదశి ప.1.22; శతభిషం ఉ.10.58; సా.వ.5.16ల 6.51.

**బుధవారం 30-03-2022**

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండ టం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగు తాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగ లవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

# హిందువుల పుణ్యస్థలి బాలి

## సంకీర్తన



అత్యధిక ముస్లిం జనాభా వున్న ఇండోనేషియాలోని బహు చక్కని దీవి బాలీ. బాలీలో అత్యధిక భాగం హిందువులే ఉన్నారు. దీన్ని దేవతల నివాసంగా పిలుస్తారు. అంత ప్రశాంతంగా, మనోహరంగా ఉంటుంది. 2.5 మిలియన్ల జనాభాలో 90శాతం హిందువులే ఉన్నారు. తమను ప్రశాంతంగా ఉండేట్టు చేయమని, ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరుతూ ప్రతీ ఇంటా పూజలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఆ మంత్రోచ్ఛారణ అంతటా వినవస్తూంటుంది. ప్రతీ దేవాలయంలోనూ సాయంత్రాలు పూజలు, మంత్రాల పఠనంతో ఆధ్యాత్మిక వాతావరణం కట్టేస్తుంటుంది. పలు దేశాల నుంచీ ఎందరో పర్యాటకులు వస్తూ పోతున్నప్పటికీ ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలకు మాత్రం ఎలాంటి ఆపదా కలగలేదు. ఇక్కడి ప్రధాన మతం ఆగమ హిందూ ధర్మం. 11వ శతాబ్దంలో సుమత్రా, జావాల్లో హిందూ ప్రచారం బాగా జరగడంతో బాలీలో ఆగమ హిందూ ధర్మం ఏర్పడింది. భారతదేశం నుంచీ వచ్చిన మతమే అయినప్పటికీ బాలీలో హిందు, బౌద్ధ, జావా మతాలు ఆచారంలో ఉన్నాయి. 15వ శతాబ్దంలో జావాకు ఇస్లాం రావడంతో అక్కడి కళాకారులు, సంగీతకారులు అనేకమంది బాలీకి పారిపోయారంటారు.

**సృజన సంపన్నులు:**

బాలీ ప్రజలు ఎంతో సృజన సంపన్నులు. సంప్రదాయసిద్ధమైన శక్తి సామర్థ్యాలు ఎక్కువగా మతపరమైన కార్యకలాపాలకే వినియోగిస్తారు. రామాయణం, భారతం పట్ల అపార భక్తి శ్రద్ధలున్నాయి.వాటిలోని కథలతో ఇక్కడి ప్రజలు స్ఫూర్తి పొందుతున్నారు. ప్రతీ పండుగ, సందర్భం ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా, కళాత్మకంగా చేసుకోవడం వారి ప్రత్యేకత. ప్రతీ పనిలోను, ప్రతీ అంశంలోనూ సౌందర్యం తొణికిసలాడుతుంది. వారిది కళా దృష్టి కావడమే అందుకు కారణం.

**అందమైన పల్లె కూటా:**

బాలీలోని దిన్‌పాసార్, సింగరాజా పట్టణాలు ఎంతో బావుంటాయి. టూరిస్టులను అమితంగా ఆకట్టుకుంటున్న కూటా బాలీ విమానాశ్రయానికి సమీపంలోనే ఉంది. ఇదో కుగ్రామం. ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.1970ల నుంచీ పర్యాటకుల రాక ఎక్కువయింది. విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ తన 'సాగరిక' అనే కవిత 80ఏళ్ల క్రితం ఇక్కడ పర్యటనికి వచ్చినపుడు రాశారు. "విదేశీయునిగా నేను మొదటగా ఇక్కడికి వచ్చినపుడు ఆరాతి తీరంలో నువ్వు కూర్చుని వున్నావు. నన్ను ఆహ్వానించావు. మనం ఇద్దరం పువ్వుల్ని సేకరించాం. నేను మరోసారి వచ్చినపుడు నువ్వు వాణిజ్య రాకుమారుడివి. మళ్లీ నన్ను ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించావు. దేవతలను కలిసి ప్రార్థించాం. నా ఆస్తులు తరగిపోయాయి. ఇవాళ నా వీణతో వచ్చాను.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం టీడీపీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రుత్తల యర్రాపాత్రుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శేషు కుమార్, అల్లు రామునాయుడు, అల్లంపల్లి వెంకటరమణ, ఒబ్బలరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండ మండలంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు



గొలుగొండ (విజయ భాను న్యూస్) : తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించి నేటికీ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ గ్రామాల్లో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మంగళవారం గొలుగొండ మండలం ఏఎల్‌పురం గొల్లవీధిలో ఉన్న స్వర్గీయ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పల నాయుడు, మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, టిడిపి సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, గొల్ల సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షుడు కర్రీ నాయుడు ఉపాధ్యక్షుడు గడ్డం ఆనంద్ పాల్గొన్నారు.



మంగళవారం తెలుగుదేశం 40 వసంతాల వేడుకల సందర్భంగాగా 29 వ వార్డ్ పార్టీ సీనియర్ కార్యకర్తలు వినకోట రమామూర్తి, యన్.శంకర రావు, జీ.నరసియమ్మ, బి.కొండమ్మ లను వార్డ్ అధ్యక్షులు బొట్ట పరదేశి యాదవ్ అభ్యర్ధన మేరకు పార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్ధి శ్రీ భరత సన్మానిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నజీర్, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ పాల్గొన్నారు మరియు 29 వ వార్డ్ సీనియర్ కార్యకర్తలు,వార్డ్ నాయకులు పాల్గొనారు.

# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**-రాష్ట్రానికి దిశ దశ నిర్దేశం తెదేపా తోనే - విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**





గాజువాక (విజయభాను న్యూస్ ): నియోజకవర్గం లోని పలు వార్డులలో తెదేపా శ్రేణులు ఆధ్వర్యంలో పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరణ చేసి వందనం చేసారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జరిగిన కార్యక్రమాలలో విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని 40ఏళ్ల పార్టీ ప్రస్థానంను తెలియజేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసుగెత్తి పోయారని, మళ్ళీ తెదేపా తోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం, అందుకు మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

దానికి మనమంతా సైనుకులాగా శ్రమించి పార్టీ ని అధికారంలో కూర్చోబెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమం తెదేపా కార్పొరేటర్స్, వార్డ్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**ఘనంగా టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవం**

**పెదగంట్యాడలో........ :** హౌసింగ్ బోర్డ్ కాలనీ జంక్షన్ లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు పాల్గొని ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గంథం శ్రీనివాసరావు మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు అన్ననందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న పార్టీ ఉందంటే అది ఒక్కటీడీపీ మాత్రమె అని అన్నారు. వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయారని, తెలుగు దేశం పార్టీ చంద్రబాబు నాయుడు పాలన కై ప్రజలు ఎదురు చూస్తున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు అద్యక్షుడు బాసెట్టి అప్పారావు, సుదర్శన్, వియ్యపు వెంకన్న, కూన వెంకట రావు, ఉమా మహేశ్వరరావు, సత్యారావు, భాస్కర రావు, ప్రకాష్, లక్ష్మి టీడీపీ నేతలు, మహిళలు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

**67వవార్డ్ లో...... :** తెలుగు దేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పిలుపు మేరకు జిల్లా పార్లమెంట్ అధ్యక్షలు పల్లా శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు 67 వార్డ్ అప్పన్న కాలనీ లో ఉదయం 8 గ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు మహిళా నాయకులు సర్వసిద్ధి అనంత లక్ష్మి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## తూతూ మంత్రంగా మారిన మండల స్థాయి సమీక్షా సమావేశాలు



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : మండలంలో సమస్యలపై చర్చిందేందుకు , మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు తెలిసింది . మండల స్థాయిలో ప్రజల సమస్యలపై సర్పంచ్ లు , ఎంపీటీసీల ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో సమీక్షించి నిర్ణయాలు తీసుకునే సమావేశాలు ప్రస్తుతం తూతూ మంత్రంగా మారాయి . ఈ సమావేశాలు విలేకర్లకు తెలియక పోవడంతో ప్రజాప్రతినిధులు ఈ సమావేశాలలో మండల సమస్యలపై ఎలా సమీక్షస్తారు అనే విషయాలు ప్రజలకు తెలియని పరిస్థితి ఏర్పడింది .

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే రాజకీయ చైతన్యం, పేదల సంక్షేమం మొదలయింది

## భీమిలి టీడీపీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా భీమిలి జోన్ 3వ వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ వేడుకలకు కోరాడ రాజబాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యా లయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో జెండా ఎగుర వేసి, అనంతరం చిన్న బజార్ జంక్షన్లో ఉన్న అన్న నంద మూరి తారక రామారావు విగ్రహానికీ పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సంధర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రం దేశ రాజకీయ నాయకుల చేతిల్లో ఉండెటప్పుడు తెలుగు వారికి అడుగడుగునా అవమానాలు జరిగేవని అన్నారు.డిల్లీ పెద్దలు చెప్పినట్లుగా ఐదేళ్లల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. అటువంటి సంధర్భంలో తెలుగు వారి ఆత్మ గౌరవం నినాదంతో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావానికి పునాదులు పడ్డాయని అన్నారు. నాటి నుండి గ్రామ గ్రామాన రాజకీయ చైతన్యం మొదలయింధని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే తారక మంత్రంతో ప్రజా సేవలో తెలుగుదేశం పార్టీ పుట్టి నేటికి 40 ఏళ్లు పూర్తవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సామాజిక వ్యవస్ట కోసం రాజకీయ వ్యవస్ట ఉండాలే కానీ, రాజకీయ వ్యవస్థ కోసం సామాజిక వ్యవస్థ ఉండకూడదని ఎన్టీఆర్ ఆలోచన అని అన్నారు. ఆ స్ఫూర్తి నేడు పల్లె పల్లెకు రాజకీయ చైతన్యం మొదలయిందని అన్నారు. తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి డి.ఎ.ఎన్.రాజు మాట్లాడుతూ టిడిపి అంటే కార్యకర్తల పార్టీ అని నాటి నుండి నేటివరకు వారే పార్టీకి పట్టుకొమ్మలు అని అన్నారు. రానున్న రోజుల్లో అందరం ఐక్యతగా ఉండి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే భీమిలి మండలం దాక మర్రి ఉప సర్పంచ్ కంటుభుక్త . రామాదేవి ఆధ్వర్యంలో టి డి పి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వర రావు, మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన, షేక్ అన్వర్, కంచెర్ల కామేష్, జలగడుగుల మురళి, అరసవిల్లి అక్కన్న, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, లక్ష్మణరావు, తాతారావు, అరసవిల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1న పరీక్షా పే చర్చ

# విజయవంతం చేయండి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారత ప్రధాని నరేంద్ర మోడీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆత్మ ధైర్యాన్ని నింపేందుకు ఏప్రిల్ 1న పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ టి ఎస్ ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ...

గత నాలుగు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా పండుగ వాతావరణం పరీక్షలు నిర్వహించుకోవాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఐదోసారి ఏప్రిల్ 1న సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తొలగించి ప్రశాంత వాతావరణంలో రాయగలిగే పరిస్థితులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కల్పించాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

# మంజీరా సరోవర్ ప్రీమియర్ హొటల్, ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం: హైదరాబాద్ మంజీరా గ్రూప్ ఆధ్వర్యంలో మంజీరా హొటల్స్ అండ్ రిసార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సరోవర్ హొటల్స్ భాగస్వామ్యంతో రాజమండ్రిలో 5 స్టార్ హొటల్ మంజీరా సరోవర్ ప్రీమియర్ రాజమండ్రి మంజీరా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు మంజీరా గ్రూప్ సీఎండీ జి. యోగానంద్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి లీజుకు తీసుకున్న 6 ఎకరాల భూమిలో ఈ హొటల్, కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేసిన ఈ హొటల్ ఉభయగోదావరి జిల్లాల్లో ప్రయా ణాన్ని, పర్యాటకాన్ని గణనీయంగా అభివృద్ధి చేయనుందన్నారు. రాజమండ్రిలో కొత్త హొటల్‌ను ప్రారంభించడం గురించి సరోవర్ హొటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బకాయ మాట్లాడుతూ ఏపీ మార్కెట్‌లో తమ స్థానాన్ని బలోపేతం చేయడానికి మంజీరా సరోవర్ ప్రీమియర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు.

# కొలంబియా సమావేశంలో అనీల్ నీరుకొండ ఆసుపత్రి డాక్టర్ కు అవకాశం

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : ఈ నెల 13 నుంచి 18 వరకు కొలంబియా లో జరిగిన వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ బ్యూరో సమావేశంలో విశాఖలోని అనిల్ నీరుకొండ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ బి వి ఎస్ రామన్ కు అవకాశం కలిగినట్లు అనీల్ నీరుకొండ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. ప్రపంచంలో ఐదు వందల మంది న్యూరో సర్జన్ పంపిన పరిశోధన పత్రాల్లో 20 పరిశోధనా పత్రాలు మాత్రమే ఎంపికై వారిని సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిపారు.న్యూరో సర్జరీ లో ఫొటో స్కోప్ వ్యాసానికి అమెరికా న్యూరో సర్జన్ హర్వర్ యూనివర్సిటీ ముద్రిస్తున్న గ్లోబల్ న్యూరో సర్జరీ జర్న ల్ లోఆ పత్రాన్ని ఎంపిక చేశారనీ చెప్పారు. అనిల్ నీరుకొండ హాస్పిటల్ ప్రపంచ వేదికపై ఆహ్వానించినందుకు, హార్వర్డ్ యూనివర్సిటీ జర్మల్ ఆహ్వానం అందుకున్నందుకు ఆస్పత్రి సూపరింటెండెంట్ ,డైరెక్టర్ వెంకటరత్నం, సిఈఓ భరత్ రెడ్డి రామన్ ను అభినందించారు.



# 21 చెత్త సేకరణ రిక్షాలు మంజూరు

మాకవరపాలెం (విజయభాను న్యూస్): స్వేచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరణకు ప్రభుత్వం రిక్షాలు మంజూరు చేసింది. ఈ మేరకు మండలంలోని 31 పంచాయతీలకు గాను మొదటి విడతగా 21 చెత్త సేకరణ రిక్షాలు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. వీటిని పంచాయతీలకు పంపిణీ చేయనున్నట్టు ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు.

# హెచ్చరిక బోర్డు ఏర్పాటు



అనంతగిరి (విజయభాను న్యూస్) : వి.అభిషేక్ సబ్ కలెక్టరు పాడేరు వారి తే.23.3.2022 దీన అదేశములు, అను సరించి బీంపోలు పంచాయితీ లో గల నందకోట రెవిన్యూ గ్రామము సర్వే నెం.61 రు షంగ్రీలా వారు అక్రమించిన డి.పారం పట్టా లో మంగళవారం భీంపోలు గ్రామ రెవిన్యూ అధికారి నంద, భీంపోలు వారు మరల హెచ్చరిక బోర్డు ను పెట్టి యున్నారు. మరల బోర్డు ను తీసి వేసిన. భూమిలోనికి ప్రవేశించిన ఎడల క్రిమినల్ చర్య తీసుకో బడున ని షంగ్రీలా వారిని హెచ్చరించడమైనదని ఎమ్.వెంకట వరప్రసాద్ తాహసీల్దార్ అనంతగిరి వారు తెలిపియున్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆనందపురం (విజయభాను న్యూస్) : ఆనందపురం మండ లంలోని వేములవలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బమ్మిడి ఉమ, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి ఉత్సాహపూరిత వాతావరణంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం జరిగిన సభలో బమ్మిడి ఉమ, కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ లు మాట్లాడుతూ తెలుగుజాతి కష్టాల్లో ఉన్నప్పుడు ఎన్టీఆర్ పార్టీ పెట్టారని ముఖ్యంగా పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో టీడీపీని స్థాపించారని ఇప్పటికీ అదే నినాదంతో పార్టీ నడుస్తోందని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా చెక్కుచెదరని ప్రజా అభిమానంతో కొనసాగుతున్న పార్టీకి బలం కార్యకర్తలు నాయకులేనని ఇకపై నాయకులంతా తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదేవిధంగా ఆనందపురం గ్రామాల్లో కూడా వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, ఎంపీటీసీలు కొట్యాడ రమాదేవి,బంటుబిల్లి అప్పలస్వామి, మాజీ సర్పంచులు శ్రీనాధు సుశీల, బమ్మిడి సూర్యనారాయణ, శ్రీనాధు నారాయణరావు, నాయకులు కొట్యాడ రెడ్డి బాబు, కోరాడ రమణ, కొట్యాడ సత్యమూర్తి, బోధ నారాయణ అప్పడు, బోధ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవం

**పాడేరు పట్టణమంతా పసుపు మయం**

**వందల బైకులతో పట్టణ పురవీధుల్లో భారీ నీ ర్యాలీ**

**దద్దరిల్లిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రసంగం**




పాడేరు (విజయభాను) : తెలుగుదేశం పార్టీ 40 వసంతాలు పూర్తి చేసుకొని 41వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అదేశాలమేరకు పాడేరు నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో కుమ్మరిపుట్టు నుండి ఆర్టిసి కాంప్లెక్స్ మీదుగా డిగ్రీ కాలేజ్ సాయిబాబా గుడి ఓల్డ్ బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ తో స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించి అమరులైన నాయకులకు కార్యకర్తల ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. రోబ్బి రాము అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు పేద బడుగు బలహీన వర్గాల కోసం1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించారని, ఎన్టీఆర్ తర్వాత టిడిపి తరఫున అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరిగెత్తించాన్నారు.తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టీడీపీ పుట్టిందన్నారు. సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు చరిత్ర చదవాలంటే టీడీపీ ఆవిర్భావానికి ముందు.. ఆవిర్భావం తర్వాత అని చదవాల్సిందేనన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి సంస్కరణలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని కొనియాడారు.ఎన్టీఆర్ ఆశయాలు.. ఆలోచనలకు అనుగుణంగా పార్టీ బలోపేతం కానుందని, పార్టీ స్థాపించిన మూహుర్త బలం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో పేదల సంక్షేమానికి వారి అభ్యున్నతి పెద్ద పీట వేసే పథకాలకు రూపకల్పన చేసి అప్పటివరకు కేవలం ఇందరకు మాత్రమే పరిమితమైన పేదల పక్షపాతి ముద్రను ఎన్టీఆర్ తాను కైవసం చేసుకున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పక్క ఇల్లు జనత వస్త్రాల పంపిణీ తో చరిత్రకెక్కారు. కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా ఎన్టీఆర్ తన హయాంలో అనేక పాలన సంస్కరణలు తెచ్చారన్నారు.అనంతరం 40 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్స్య రాస మణికుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎం.వి వి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి,గోవింద్ మాస్టర్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా సురేష్ కుమార్,రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు సోమేలి,చిట్టిబాబు,జి మాడుగుల ఎంపిపీ కొర్ర పద్మ,అరకు పార్లమెంట్ మహిళ కార్యదర్శి కబ్బాడి శాంతి కుమారి, అరకు పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్, ఐదు మండలాల మండల ప్రెసిడెంట్ లు,రాంనాయుడు,కొంతేలి,వెంకట ప్రసాద్,రోబ్బి రాము,బుద్ధ జ్యోతి,బి వరలక్ష్మి, జి,ఉషా రాణి ఎంపీటీసీ, డి వెంకట రమణ (బుజ్జి) విశ్వనాధం, సర్పంచులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేడుకగా అరకులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



అరకులోయ (విజయభానున్యూస్) : తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అరకులో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పండుగ తెలుగు దేశం కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. అరకు... పసుపు జెండాలతో కలకలలాడింది. తెలుగు దేశం పార్టీ అరకు మండలాధ్యక్షులు శెట్టి బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ...ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు చూపించిన ఉత్సాహాన్ని ఇలాగే కొనసాగించాలని, 2024 లో తెలుగుదేశం ప్రభుత్వం స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దీనికోసం అంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు. అరకులో తెలుగుదేశం అభ్యర్థిని ఎమ్మెల్యేగానూ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగానూ గెలిపించేవరకు నిర్విరామ పోరాటం చేయాలని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీలో యువతే చాలా కీలకం అని, రేపటి చంద్రబాబు ప్రభుత్వ ఏర్పాటుకు వారే క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉందని తెలిపారు. అనుభవం లేని వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రమంతా బాధపడుతుందని, మరోసారి చంద్రబాబునే ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలంతా భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్, అబ్రహమ్, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి అప్పాలు, డుంబ్రిగుడ టిడిపి నాయకులు దన్నేరావు, ఆ మండలం పార్టీ ప్రెసిడెంట్ సుబ్బారావు, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, అనంతగిరి టిడిపి మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ సర్పంచ్ చెడ్డా లక్ష్మి, మాజీ ఎంపిటిసి సాగర లావణ్య, అరకువేలి మండల తెలుగు మహిళాధ్యక్షురాలు బురుబురు లక్ష్మి, నూకరత్నం, కళావతి, నీరజ, ఇచ్చావతి, పెదలబుడు పంచాయతీ వైస్ సర్పంచ్ విజయ నిర్మల, ద్రౌపది, హారతి, వార్డుసభ్యులు చందు, ఆర్కే, కిల్లోనాగరాజు, మాజీ ఎంపిటిసి కుమార్, టిడిపి యువనాయకుడు కళ్యాణ్, మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన్న, తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు ఈ వేడుకలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నాణ్యమైన విద్యను అందించాలి

## అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్): పాడేరు 72 వ పాలకవర్గ సమావేశం గౌరవ జిల్లా కలెక్టర్ పాడేరు పాలకవర్గ చైర్మన్. ఆనం.మల్లిఖార్జున, అధ్యక్షతన ఐటిడిఎ ప్రొజెక్టు అధికారి రోణంకి. గోపాలకృష్ణ ఆద్వర్యంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి. సుభద్ర గారు ట్రైకర్ చైర్మన్ సత్తక.బుల్లిబాబు ఎంపీ మాధవి శాసనసభ్యులు చెట్టి .పాల్గుణ .కొట్టగుల్లి.బాగ్యలక్ష్మి, సబ్-కలెక్టర్ వి.అభీషేక్ ఉన్నారు.ఏజెన్సీ గిరిజన సమస్యలతో పాటు అనంతగిరి మండల సమస్యలను సభ దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించడం జరిగిందిఅనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజులి మాట్లాడుతూ ఏజెన్సీ ఆసుపత్రులలో వైద్యులను భర్తీ చేయలనిఏజెన్సీ ఎంపిపి, ఎలిమెంటరీ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాద్యాయులను భర్తీ చేసి నాణ్యమైన విద్యను అందించలనిఏజెన్సీలో గిరిజన భాష వాలింటిర్లను రెన్యూవల్ చేసి కొనసాగించలని ఏజెన్సీలో వైద్యుల సమస్య బాగ ఎక్కువగా ఉన్నది.అనంతగిరి మండలంలో 4 పి.హెచ్.సి లకు 3 పి.హెచ్.సి లకు ఒక్కోక డాక్టర్లు ఉన్నారు. ఇద్దరు చొప్పున డాక్టర్లు నియమించలని అరుకు ఏరియా ఆసుపత్రిలో 22మంది డాక్టర్లు ఉండవలసిన చోట 3గురు డాక్టర్లు ఉన్నారు. వెంటనే భర్తీ చేయాలని సభ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. ఏజెన్సీలో ఉపాద్యాయుల కొరత చాలా ఎక్కువగా ఉన్నది.మారుమూల ప్రాంతాల్లో విద్య బోధన అందలంటే గిరిజన భాష వాలింటిర్లను కొనసాగించలని,గత పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసిన పరిస్కారం లేదని ఇప్పటికైనా రెన్యూవల్ చేసి కొనసాగించలని అనంతగిరి గుమ్మకోట ఎ.పి.ఆర్ గురుకులంలో విద్యా బోధన అందించే విషయంలోఆ పాఠశాల ప్రిన్సిపాల్ విఫలమయారు.తరచుగా పాఠశాలకు గౌరజరవడం విద్య బోధనలో విద్య ప్రమాణాలు కుంటుపడుతున్నారు. వివాదా స్పదంగా ఉన్న ప్రిన్సిపాల్ ను వేరే చోట బదిలీ చెయలని డిమాండ్ చెయడం జరిగింది.

జీనబాడు బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు ఎకంబీడేషన్ సరి పోవటం లేదు.పాఠశాలకు ఆనుకుని ఎస్.ఎస్.ఎ నిధులు కేటాయించి 1.94 కోట్ల రూపాయలతో అదనపు భవనం ఉన్నది దానికి ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థినీలకు ఎకంబీడేషన్ కల్పించాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది.ఈ కార్యక్రమంలో లిపాంగి.రవీంద్ర, నరాజీ. సురేష్‌లి ఉన్నారు.

# సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం 43 రోజులకు రూ.2.31 కోట్లు



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను కోవిడ్ నిబంధనలు పాటిస్తూ సోమవారం నిర్వహించారు.గడచిన 43 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.2,31,66,870/-(రెండు కోట్ల,ముప్పై ఒక్క లక్ష,అరవై ఆరు వేల,ఎనిమిది వందల డభై రూపాయలు) రాగా బంగారం 640 గ్రాములు,వెండి 1 కేజీ 200 గ్రాములు లభ్యం కాగా విదేశీ కరెన్సీ యుయస్ఏ డాలర్లు 209,సింగపూర్ డాలర్లు2,బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ 10 పౌండ్స్ తో పాటు కొంత విదేశీ ద్రవ్యము లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు మరియు దేవస్థానం పాలక మండలి సభ్యులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గౌరవాన్ని ఢిల్లీలో వెలుగెత్తి చాటిన ఘనత తెలుగుదేశం పార్టీదే

## ఉచితంగా పంచడానికి ఉన్న డబ్బు... పన్నులు రద్దు చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి లేదా



మాధవధార (విజయభాను న్యూస్): తెలుగు జాతి గౌరవాన్ని ఢిల్లీలో వెలుగెత్తి చాటిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని 50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నలభై వసంతాల ఆవిర్భావ వేడుకలను 50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డ్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ 40వసంతాల లోగోను ఆవిష్కరించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. బిర్లా జంక్షన్ వద్ద గల ఎన్ టీ ఆర్ విగ్రహానికి వరప్రసాద్ చేతులు మీదుగా పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదీన హైదరాబాద్ నగరంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ పార్టీ తెలుగు ప్రజల కోసం,తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు.తెలుగుజాతి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తెలుగు వారికి గుర్తింపు లేనప్పుడు టీడీపీ ఆవిర్భవించిందని,రూ. 2కే కిలో బియ్యం ద్వారా ఆహార భద్రత,పక్కా ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఇళ్లు ఇచ్చారు.ఇప్పుడు ఆ పథకాలే దేశవ్యాప్తంగా అమలు అవుతున్నాయని అన్నారు.బీసీలకు రాజకీయ గుర్తింపు తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.జాతీయ రాజకీయాల్లో కూడా టీడీపీ తనదైన ముద్ర వేసిందని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు ప్రస్తుతం పరిస్థితిలో రాష్ట్రానికి టీడీపీ అవసరమేంటో ప్రజలకు పూర్తిగా అర్థమైందని,రాష్ట్రంలో ఏ మద్యమైనా జగన్ కనుసన్నల్లోనే సరఫరా అవుతుందని అన్నారు. మద్యంలోని ప్రీమియం బ్రాండ్లు ఏపీలో కన్పించకుండా పోయాయి. కిళ్లీ కొట్టులో కూడా ఆన్ లైన్ పేమెంట్లు ఉంటే ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ పేమెంట్లు ఉండవా అని ప్రశ్నించారు.మద్యం విషయంలో సీఎం జగన్ దోపిడీ ఏ స్థాయిలో ఉందో ప్రజలు తెలుసుకోవాలి అని అన్నారు.చెత్త పై పన్ను వేసి ప్రజలకు ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. పథకాలు రూపంలో ప్రజా ధనాన్ని ఉచితంగా పంచడానికి ఉన్న డబ్బు పన్నులు రద్దు చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి లేదా అని సనపల వరప్రసాద్ డిమాండ్ చేసారు.

మద్యపానం నిషేధం అన్న జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు కొత్తగా మద్యం దుకాణాలు ఏర్పాటుకు పర్మిషన్ ఇవ్వడం హేమరుపాటు చర్యగా భావిస్తున్నామని అన్నారు.జన నివాసలు మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలగించాలని గత పద్దెనిమిది రోజులుగా నిరసన తెలుపుతుంటే కనీసం చర్యలు తీసుకొని పరిస్థితిలో నేడు వైసీపీ ప్రభుత్వం ఉందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వరప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు.వార్డ్ మహిళా అధ్యక్షులు పైడి పుణ్యవతి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని,రాష్ట్రంలో వైసీపీ పాలన గూండా రాజ్యం గా మారిందని అన్నారు. తెలుగు యువత అధ్యక్షులు బొందల మదన్ మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత పరిస్థితి దయనీయంగా మారిందని, కంపెనీలు లేక పెట్టుబడులు లేక యువత నిరుద్యోగులుగా మిగిలిపోతారని వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

ఈ కార్యక్రమంలో మూల అప్పారావు, సనపల రామచంద్రరావు,పెంటకోట శ్రీనివాస్,పెంటకోట వెంకటరమణ, ఎండా ధాత్రి,ఎన్ టీ ఎస్ కుమార్,నాగన్న,పేడాడ మధు,సనపల సత్యనారాయణ, సనపల భాను ప్రకాష్,సన్యాసి నాయుడు,బత్తుల చక్రవర్తి, అరుణ్, పైడి అప్పలనాయుడు,చక్రధర్,అన్నెపు పరమేష్,పి. అప్పలనాయుడు, నాగరాజు, నంబాళ్ల సత్యనారాయణ,సనపల గోవింద రాజు,మన్యపురి శ్రీనివాస్,అజయ్, కనమటి రమణ మూర్తి,నిర్మల, పార్వతి, హేమ, అమృత,బంగారయ్య, శేఖర్,కూర్మారావు, శ్రీను, రంధి ఈశ్వరరావు, బోయపాటి శ్రీనివాస్,పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వాడవాడలా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పరవాడ (విజయభాను న్యూస్): తెలుగుదేశం పార్టీ 40 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ తరుణంలో మన మాజీ మంత్రివర్యులు బండారు సత్యనరాయణమూర్తి స్వగ్రహమైన వెన్నలపాలెం,

పరవాడ,తాణాం,రావాడ,నాయుడుపాలెం,చీపురుపల్లి తథితర గ్రామాల్లో టిడీపి అవిర్భావ దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి. పరవాడ మండలం తానం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 40 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ తరుణంలో తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సీనియర్లకు నాయకులకు పాదాభివందనం చేస్తూ శాలువా పూలదండలతో సత్కరించి సీనియర్ నాయకులను కార్యకర్తలను గౌరవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దలు పార్టీ సీనియర్ నాయకులు పైలా జగన్నాథరావు , కన్నూరు వెంకటరమణ , రొంగలి గోపాలకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది. పరవాడ గ్రామంలో మండల తెలుగు యువత పైల చిన్న అక్కునాయుడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసుకొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యకర్తలు అందరి సమక్షంలో కేక్ కటింగ్ చేసుకొని పరవాడ సంతలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు, బండారు సత్యనారాయణ, పైల రామచంద్ర రావు, పైల బుజ్జి, పైల సీతారాం, పైల కృష్ణ, తేలు చలపతిరావు, పోతల బుజ్జి, ఈర్ల సతీష్, పోతాల గోపి, చుక్క వెంకట్రావు, రెడ్డి అప్పారావు, గోల్డ్ షాప్ గణేష్, గణపర్తి ఈశ్వర్ రావు, పైల సన్యాసినాయుడు, గండి మహేష్, శైలజ, వర్రీ చంద్రశేఖర్ రెడ్డి రాజశేఖర్, లాలం అయ్యబాబు, గండి అప్పారావు, బండారు సాయి మరియు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.వెన్నలపాలెంలో మాజీమంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి అద్వర్యంలో అవిర్భావ దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి.ఈకార్యక్రమంలో రథాల సన్యాశిరావు, పైల వరలక్ష్మి,అభినాయుడు,బోజంకి నాయుడు తథితర్లు పాల్గోన్నారు.రావాడ పంచాయితీలో టిడిపి అద్యక్షులు వియ్యపుచిన్నా అద్వర్యంలో టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. నాయుడు పాలెంలో టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకులు అంగరంఘ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మరియు మాజీ

# నేడు సీఎం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు

## గీతం విద్యా సంస్థలు అధినేత శ్రీ భరత్



భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా మంగళవారం భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో తగరపువలస బంతాట మైదానంలో బహిరంగసభ ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి గీతం విద్యా సంస్థలు అధినేత శ్రీ భరత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాల్గవ వార్డు యూత్ నాయకులు తొత్తడి సూర్య శ్రీ భరత్ కు, కోరాడ రాజబాబు లకు గజమాలలు వేసారు. అనంతరం శ్రీ భరత్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్ కోసం నాటి సి.ఎం చంద్రబాబు ఆలోచించేవారనీ తెలిపారు. నేడు సి.ఎం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారనీ అన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలులో పాల్గొన్న ప్రజలను చూస్తుంటే వైకాపా ప్రభుత్వం మీద విరక్తితో ఉండడం కన్పిస్తుందనీ తెలిపారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమే ననీ జోష్యం చెప్పారు. వైఎస్సార్ ప్రభుత్వం మీద సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుండడం ప్రజలు గ్రహించారనీ అన్నారు. భీమునిపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వస్తే వృద్ధులును, మహిళలను,యువతను మోసం చేసారని తెలిపారు. చంద్రబాబు హయాంలో యువతకు న్యాయం చేసారనీ చెప్పారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కంపెనీలు తీసుకుని వస్తే ,ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేస్తున్నారనీ చెప్పారు. ఉత్తరాంధ్ర ని మోసం చేసే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అనీ తెలిపారు. ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అనీ తెలిపారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరు చెప్పి దోపిడీ చేస్తుందనీ చెప్పారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ నలభై సంవత్సరాల నుంచి పార్టీ జెండాను మోసే ప్రతీ ఒక్క కార్యకర్త కు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. టిడిపి పార్టీ విజయం సాధించడానికి యువతే లక్ష్యంగా పనిచేయాలనీ చెప్పారు. భీమిలి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు డిఎన్ ఎ రాజు మాట్లాడుతూ 2009 లో కాంగ్రెస్ గెలిచి అస్సాం వెళ్ళినట్లే రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం కూడా అస్సాం వెలుతుందనీ ఎద్దేవా చేశారు. మహిళ ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, గోడి అరుణ, భీమిలి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బోయిరమాదేవి, మండలం మహిళ ఆధ్యక్షురాలు మొటూరి కనకరత్నం,1వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు తమ్మిన సూరిబాబు,విశాఖ పార్లమెంటరీ టీడీపీ నియోజకవర్గ కార్యదర్శి పిట్టా సురేష్, ,1వ వార్డు ప్రధాన కార్యదర్శి వానపల్లి సత్య,2వ వార్డు పార్టీ ఆధ్యక్షులు బడిగింటి నీలకంఠం,2వ వార్డు వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ గణేష్ రెడ్డి,4వ వార్డు అధ్యక్షులు పాసి నరసింగరావు, భీమిలి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్యక్ష శినగం రామకృష్ణ, ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దంతులూరి సిద్ధార్థ వర్మ, విశాఖ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు లోడగల జానకిరామ్ ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి స్థలము కబ్జా చెయ్యలేదు

## - విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ



మధురవాడ (విజయభాను న్యూస్): : గత రొండు రోజులుగా విశాఖ శివారు మధురవాడ మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెం గాయత్రీ నగర్ సమీపంలో సంచలనం రేపిన భూ వివాదం పై విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణ స్పందిస్తూ మంగళవారం వివాదాస్పదంగా మారిన స్థలం లోనే ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఒక పోలీస్ అధికారి భూమిని కబ్జా చేశానని వస్తున్నా ఆరోపణలు అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. పూర్తి ఆధారాలతో మాట్లాడెందుకే దీనిపై ముందుగా నేను స్పందించలేదని ఆయన తెలిపారు. శనివారం రాత్రి నేను ఇంటి దగ్గర ఉండగా ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న నా వెంచర్ కి పక్కన రాత్రి సమయంలో ఎవరో రోడ్డు కి మధ్యలో గోడ కడుతున్నారు అని సమాచారం ఇచ్చారని అన్నారు. దానికి నేను స్పందించి వెంటనే పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసి ఏదైతే నిర్మాణం జరుగుతుందో దానిని అపి వేయమాని మరుసటి రోజు దానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని వారిది అయితే కట్టుకోమని పోలీసులకు తెలిపాను అని అన్నారు. అంతేగాని ఆయన స్థలాన్ని కబ్జాకి అయితే పాల్పడలేదని అన్నారు. వివాదాస్పద భూమి పక్కనే ఉన్న సర్వే సంఖ్య 224 మధురవాడ కి చెందిన పది ఎకరాల స్థలం రైతులకు చెందినదని దీనినే డెవలప్ చేయమని సంవత్సరం క్రితం మా సంస్థ కి స్థలాన్ని అందించారని అన్నారు.

మాకు డెవలప్మెంట్ కి ఇవ్వక ముందు ఈ స్థలం ఖాళీగా ఉండేదని ఇందులో ఎలాంటి లే అవుట్ రహదారులు గాని, మాస్టర్ ప్లాన్ రహదారులు గాని లేవని స్పష్టం చేసారు, పలు చోట్ల మనం వాడే రహదారిని పర్మినెంటు రోడ్డు గా భావించడం తగదని ఆయన అన్నారు. అందులో భాగంగానే నా స్థలంలో ఏదైతే రోడ్డు అని ఆరోపణలు చేస్తున్నారు అది రోడ్డు అయితే కాదని అందుకే దానిని మూసివేసమని అన్నారు. మేము చేపట్టిన నిర్మాణానికి సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదని నిర్మాణానికి పక్కనే ఫెరి ఫెరల్ రోడ్డు ని ఏర్పాటు చేసి కల్వర్ట్ నిర్మించామని, లేదంటే తక్షణమే తొలిగిస్తామని అన్నారు. ఇదిలావుండగా మధు చెందిన 168 గజాల స్థలంలో ప్రభుత్వ అధికారుల వద్ద నుండి పూర్తి అనుమతులు పొంది నిర్మాణ పనులు చేపట్టవచ్చని అందులో నాకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన వ్యక్తం చేశారు.

ఇక్కడ వచ్చిన సమస్యల్లా నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవు అది కూడా రాత్రి నిర్మాణాలు చేపట్టడంతో సమస్య తలెత్తిందని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ వ్యాపారం చేస్తే ఏదో విధంగా ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తూ ఉంటారు కాబట్టి, హైదరాబాదే మేలు అని స్పష్టత ఇచ్చారు. తన వల్ల సీఎం జగన్‌కు చెడ్డపేరు రాకూడదనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నట్టు వెల్లడించారు. ఇకపై విశాఖలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు చేపట్టనని, పాత ప్రాజెక్టులు పూర్తయ్యేవరకు కొనసాగుతాయని వివరించారు.

### ఇంటెలిజెన్స్ ఎస్పీ మధు వివరణ....

నేను కొనుకున్నా సర్వే సంఖ్య 90/1 పి కి చెందిన 168 గజాల స్థలం విశాఖ ఎంపి ఏమి కబ్జా చెయ్యలేదని అన్నారు. కేవలం రాత్రి పూట నిర్మాణం చేపడుతున్న మని స్థానికుల పిర్యాదు మేరకు ఎంపి గారు పోలీస్ లకి పిర్యాదు చేసి నిర్మాణ పనులు ఆపించారని అన్నారు. అంతే గాని ఎటువంటి కబ్జాలకు పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు.

# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

ములగాడ : (విజయభాను న్యూస్ ): పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మహాలక్ష్మి కూడలిలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఏఐటీయూసీ సీఐటీయూ ఐఎన్టీయూసీ డి హెచ్ పీ ఎస్ తదితర సంఘాలు పాల్గొని కాంట్రాక్టు కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్కోర్టులను రద్దుచేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రతి కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు ఇరవై ఆరు వేల రూపాయలు జీతం ఇవ్వాలని పిఎఫ్ ఇఎస్ఐ సక్రమంగా కట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వరాదని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విస్తృత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కాండ్రేగుల కెసత్యాంజనేయ, సీఐటీయూ పైడ్రాజూ ఐఎన్టీయూసీ అబ్బాయి, టి హెచ్ పీ ఎస్ జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు, తిరుపతి రావు మన్మధరావు చంద్రశేఖర్ కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## టేబుల్ అజెండాలతో కలిపి అన్ని అంశాలు ఆమోదం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : స్థాయి సంఘంలోనూ పొందుపరచిన అన్ని అంశాలు ఆమోదం తెలిపినట్లు స్థాయి సంఘ చైర్ పర్సన్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళ వారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పాత సమావేశ మందిరంలో జరిగిన స్థాయి సంఘ సమావేశంనకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అజెండాలలో మొత్తం 47 అంశాలు పొందుపరచగా టేబుల్ అజెండాగా 18 అంశాలు చేర్చడం జరిగిందని, అన్నింటిపై స్థాయి సంఘం సభ్యులు సుదీర్ఘంగా చర్చించి అంశాలను ఆమోదం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ స్థాయి సంఘ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు, అందరు శాఖాధిపతులు మరియు జోనల్ కమిషనర్లు, అందరు కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధిలో నిపుణుల భాగస్వామ్యం అవసరం

**జీవీఎంసీ కమీషనర్ లక్ష్మీ శ**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : నగరాభివృద్ధిలో నిపుణుల సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరమని జీవీఎంసీ కమీషనర్ లక్ష్మీ శ అన్నారు. మంగళవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో జీవీఎంసీ కమీషనర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ సివిల్ ఇంజనీరింగ్, పర్యావణ శాస్త్రం, మేనేజ్‌మెంట్, జర్నలిజం ఆచార్యులతో భేటీ అయ్యారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఆచార్య వై.అబ్బులు, ఆచార్య వజీర్ మహ్మద్, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఇంజనీర్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగర అభివృద్ధిలో సమీర్ శర్మ సేవలు అమోఘం

**- ఏపీ సీఎస్ సమీర్ శర్మతో రొంగలి జగన్నాథం భేటీ**



అమరావతి (విజయభాను న్యూస్) : ఏపీ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) డా. సమీర్ శర్మని మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం.ఈ సందర్భంగా 1990-92 కాలంలో ఆయన విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో కమిషనర్ గా పని చేస్తుండగా ఇరువురు గత స్మృతులు గుర్తు చేసుకుంటూ, విశాఖ నగర అభివృద్ధితో పాటు ముఖ్యంగా విశాఖ మ్యూజియం, బీచ్ రోడ్, అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందించి, నగర అభివృద్ధిలో భాగస్వాములు అయినందుకు, గత స్మృతులు గుర్తు చేసుకుంటూ, ఇరువురి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకొని, ఈనాడు మీరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని రొంగలి జగన్నాథం అభినందనలు తెలిపారు.

## వీరుమామ వాటర్ బర్డ్ ఛాలెంజ్ కు అపూర్వ స్పందన




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ ఆధ్వర్యంలో జరగనున్న తెలుగమ్మాయి పోటీలలో భాగంగా అభ్యర్థులకు మరియు విశాఖ వాసులకు వాటర్ బర్డ్ ఛాలెంజ్ మొదలుపెట్టారు . అందాల పోటీ అంటే అందం తో పాటు మనసు తో చేసే మంచి పనులను కూడా పరిగణ లోకి తీసుకొవాలని , అందుకే ఎండా కాలం పక్షిలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత కనుక ఈ ఛాలెంజ్ పెట్టామని , ఇప్పటికే సుమారు 400 మంది చేసారని ఇలా చేసే ప్రతి ఒక్కరు బాల్కనీ లో ఒక్క మట్టి పాత్ర లో నీళ్ల పెట్టి , ఆ ఫొటో 9912999949 నంబరుకు వాట్సాప్ చేస్తే డిజిటల్ సర్టిఫికెట్ అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

# నగరంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవాలు





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా గండి బాబ్జి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఆర్.కె బీచ్ వద్ద వున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి అక్కడ నుంచి సుమారు 200 బైకులతో గండి బాబ్జి సారథ్యంలో ముఖ్య అతిధిగా విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మరియు దక్షిణ నియోకికవర్గం నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున జై గండి బాబ్జి జై జై గండి బాబ్జి, జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అన్న నినాదాలతో హెూరెత్తిన వుత్తేజంతో రలీగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కు తరలి వొచ్చారు.

అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ ఇన్చార్జ్ శ్రీ భరత్ ముఖ్య అతిథులుగా సాంస్కృతిక విభాగం నృత్య ప్రదర్శన వేడుకలు కోలాటాలు మరెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నందమూరి తారక రామారావు వేష ధారణ, డైలాగుల పోటీలు పెట్టి గెలిచిన వారికి ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు.విశాఖ దక్షిణ నియోజీకవర్గం కు సంబందించిన 40 మంది సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంటరీ ఇన్చార్జ్ శ్రీ భరత్ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ రాష్ట్ర కార్యదర్శి , క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్, 32 వవార్డు అధ్యక్షులు గొల్ల గాని వీర రావు బుజ్జి గోడి నరసింహాచారి దాసరి దుర్గా రెడ్డి, బొచ్చ రామిరెడ్డి, ఈరోతి చిన్న కుమార్, దాశాన సత్యనారాయణ , అల్లూరి సత్యనారాయణ రెడ్డి దొకర రమణ ఎల్లపు శ్రీనివాస్ మైలిపిల్లి శ్రీను వాసుపల్లి దాణేష్ పరదేశి యాదవ్ బంటుపల్లి సూర్యనారాయణ చక్రవర్తి అక్కి రెడ్డి జగదీష్ ఉరికిటి గణేష్ సారిపల్లి మహేష్ గనగల్ల సత్య పుక్కల్ల అప్పన్న పోలారాజు కంట జనార్ధన్ కేదార లక్ష్మీ కొనాడ చిన్న బంగారు రవి శంకర్ ఐతి మధు తాతాజీ పాడుగు కుమార్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగర పార్టీ కార్యాలయంలో జిల్లా పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు మరియు పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి దివంగత నేత, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.**

# మానవ హక్కుల పై అవగాహన కల్పించడం అభినందనీయం

**- అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర నూతన కార్యాలయం ప్రారంభం**



విశాఖసిటీ/మాధవధార (విజయభాను న్యూస్): అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం (ఐ హెచ్ఆర్ ఏ ఐ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ తన నూతన కార్యాలయాన్ని మంగళవారం గ్రేటర్ విశాఖ 51వ వార్డు, మాధవధార వుడా కాలనీ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాలయాన్ని నగర ప్రథమ పౌరురాలు జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ మానవ హక్కుల పట్ల అవగాహన కల్పించడంలో అంతర్జాతీయ మానవహక్కుల సంఘం చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో అసోసియేషన్ చేపడుతున్న అనేక కార్యక్రమాలను అభినందించారు. ఈ అసోసియేషన్ కు తమ వంతు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్ మోహన్ రావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ యొక్క లక్ష్యాలను మానవ హక్కుల పరిరక్షణకై అసోసియేషన్ చేపడుతున్న అనేక కార్యక్రమాలను వివరించారు. ఇదే స్ఫూర్తితో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మాజీ మహిళా అధ్యక్షులు, వైకాపానాయకురాలు పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ మహిళా రక్షణ లో మానవహక్కులు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేడాడ






రమణి కుమారి తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ ఈ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని రమణి కుమారి పేర్కొన్నారు. చట్టాలు మహిళలకు మరింత చేరువయ్యేందుకు వైకాపా ప్రభుత్వం దిశ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని దిశా చట్టం మహిళలకు ఓ వరమని రమణి కుమారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో

51వ వార్డు కార్పొరేటర్ వెంకట రమణ, 50 వ వార్డు కార్పొరేటర్ వి.ప్రసాద్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్(కళింగ) డైరెక్టర్ పైడి శ్రీనివాస రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు బిసి కార్పొరేషన్(కళింగ) డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం, రైల్వే యూనియన్ నాయకులు పప్పల శ్రీహరి, సీనియర్ నాయకులు బుడుమూరు తిరుమల రావు, దమయంతి మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com